## 15 నుండి కళ్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణానగర్‌లోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో ఈనెల 15 నుండి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. 15 వ తేది సాయింత్రం పుట్టబంగారు సేకరణ, 6 గంటలకు విష వ్వక్సేనారాధాన, వాసుదేవ పుణ్యాహవచనమ్, రక్షాబన్ధనమ్ అంకురారోపణ, వైనతేయ పటాభివాసం, మంగళశాసనమ్ తీర్ధ ప్రసాద్ వితరణ జరగనున్నాయి. 16 వ తేది ధ్వజారోహణం, తీర్చిసేవ, 17 వ తేది సూర్యప్రభవాహనం, హంసవాహనం, 18 వ తేది కల్పవృక్షవాహనం, 19 వతేది సుదర స్నన నారసింహయాగం, 20 వ తేది హనుమంతసేవ, 21 వ తేది మోహినీ అవతారం, 22 వ తేది గజవాహనసేవ, 23 వ తేది రథోత్సవం, రాత్రికి అశ్వవాహనం, 24 వతేది చక్రస్నానం, సాయింత్రం 6 గంటలకు పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. కార్యక్రమాలను ఆలయ కమిటి పర్యవేక్షించనుంది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసి బస్సు



**కొడవలూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కొడవలూరు మండలం, బసవాయపాలెం గ్రామ సమీపంలో ఎపి26జెడ్ 0165 ఆర్టీసి బస్సు, అదుపు తప్పి రోడ్డుకు ప్రక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. వివరాల్లోకెళితే బస్సులో 75 మంది ప్రయాణికులతో చెన్నారాయునిపాలెం నుంచి నెల్లూరుకు పోవుచుండగా, బసవాయపాలెం సమీపంలో రోడ్లు మరమ్మతులు ఉండటం కారణంగా డ్రైవర్ పసుపులేటి శ్రీనివాసులు నెమ్మదిగా బస్సును నడుపుతుండగా, ఏదో శబ్ధం వచ్చిందని దాని కారణంగా డ్రైవర్ ఉలిక్కిపడిన ప్రక్కనే ఉన్న పోలాల్లోకి బస్సును దింపానని తెలిపారు. అదృష్ట శాతం ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే కొడవలూరు పోలీసులు సంఘటన ప్రదేశానికి వచ్చి డ్రైవర్ మరియు కండక్టర్ సహాయంతో ప్రయాణికులను నెల్లురుకు పోవు మరొక్క ఆర్టీసి బస్సును ఎక్కించి, ప్రయాణికులకు ఇబ్బంది జరకుండా చూశామని కొడవలూరు పోలీసులు తెలిపారు.

## చౌక డిపో డీలర్‌పై 6ఏ కేసు నమోదు



**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని షాప్ నెంబర్-0926043పై 6ఏ కేసైఉ నమోదు చేయడం జరిగిందని కోవూరు సీఎస్‌డీటీ కృష్ణప్రసాద్ తెలిపారు. తనిఖీలో భాగంగా ఈ షాపులో 6465 కిలోల బియ్యం నిల్వలు రికార్డు ప్రకారం లేవని గుర్తించడం జరిగిందన్నారు. అదేవిధంగా 109 ప్యాకెట్ల షుగర్ ఎక్కువ ఉందని తనిఖీలో వెల్లడైందన్నారు. ఈ మేరకు డీలర్ కె. శివయ్యపై శాఖాపరమైన 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో విజిలెన్స్ సీఐ ,తదితరులు ఉన్నారు.

## బస్సులో దొరికిన పర్సును డిపోలో అప్పజెప్పిన కండక్టర్



**కావలి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త** కావలి పట్టణం కొత్తబజార్‌కు చెందిన ఓరుగంటి అనంత రాజ్యలక్ష్మి శుక్రవారం కావలి డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సులో తెట్టువరకు వెళ్లారు. ఆమె బస్సునుంచి దిగుతూ పర్సును బస్సులో మర్చిపోయారు. బస్సులో దొరికిన పర్సును కండక్టర్ సంతోష్‌కుమార్ డిపోలో జమచేసి నిజాయితీని చాటిచెప్పారు. పర్సు పోగొట్టుకున్న ఈ మహిళ శనివారం భర్తతో బస్టాండ్‌కు వచ్చి ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కెవిఆర్ బాబుకు ఫిర్యాదు చేశారు. ఆమె పోగొట్టుకున్న పర్సును డిపోలో జమచేయడంతో ఈ విషయం తెలుసుకుని ఈ దంపతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ పర్సులో ఒకటిన్నర సవర తూకం కల్గిన బంగారు గొలుసు, 1061రూపాయల నగదు ఉంది. కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కెవిఆర్‌బాబు, కండక్టర్ సంతోష్ కుమార్, సెక్యూరిటి హెడ్‌కానిస్టేబుల్ రమణయ్య తదితర సిబ్బంది సమక్షంలో ఓరుగంటి అనంత రాజ్యలక్ష్మికి పోగొట్టుకున్న పర్సును అందచేశారు. కండక్టర్ సంతోష్‌ను అందరి సమక్షంలో అభినందించారు.

## విద్యార్ధులు రాష్ట్ర స్థాయిలో మంచి మార్కులు సాధించాలి

**కలువాయి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** పదోతరగతి విద్యార్ధులు పరిక్షలలో రాష్ట్ర స్ధాయిలో మంచి మార్కులు సాధించాలని డివిజన్ ఉపవిద్యాధికారి బిక్షాలు పేర్కొన్నారు. స్ధానిక బివిఎస్ఆర్ జడ్‌పి హైస్కూల్‌ను శనివారం ఉప విదా ్యధికారి బిక్షాలు ఎంఎఇఒ బాలకృష్ణారెడ్డితో కలిసి ఆకస్మిక తనీఖీ నిర్వహించారు. పాఠశాలలోని పదోతరగతి విద్యార్ధుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్ధులను ఉద్దేశించి బిక్షాలు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్ధులకు అందిస్తున్న అమ్మఒడి జగనన్న విద్యాకానుక లాంటి ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్ధాయికి ఎదగాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కలలను సాకారం చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం అయి పురోగామి పరీక్షల నిర్వహణ పదోతరగతి విద్యార్ధులు అవాస ప్రాంతాలలో విద్యార్ధుల అభ్యసనను పరిశీలించుటలో భాగంగా ఉపాధ్యాయులు నైట్ విజిట్ చేయడం దత్తత విద్యార్ధుల అభ్యసనను వేగవంతం చేయాలని సూచనలు అందజేశారు. ఈకార్యక్రమంలో సిఆర్‌పి మహేశ్వర్, పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు. అనంతరం కలువాయిలోని జిసి, వెస్ట్, ఉర్దూ పాఠశాలలను ఎంఇఒ బాలకృష్ణారెడ్డి పరిశీలించారు. మధ్యాహ్న బోజన పధకాన్ని మెను ప్రకారం జరుగుతుందా లేదా తెలుసుకొని వారికి సూచనలు అందించి విద్యార్ధుల సామర్ధ్యాలను మెరుగు పరిచే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.

## లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టు చుట్టూ తిరుగుతూ కక్షిదారులు విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా లోక్ అదాలత్‌లో వాటిని సులువుగా పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి సి. మురళీధర్ తెలిపారు. కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కారమయ్యే కేసులన్నింటికీ పూర్తిస్థాయిలో చట్టభద్రత ఉంటుందన్నారు. న్యాయవాదులు , పోలీసులు సహకరించి ఈ కార ్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కాత్యాయని, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావు, లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు ఉన్నారు.

## కావలి శివాలయంలో కుంభమాసం తిరునాళ్ళు

**కావలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసియున్న శ్రీ దుర్గా బ్రమరాంబ సమేతంగా మల్లేశ్వరస్వామి ఆలయం (కావలి శివాలయం)లో ఈ నెల 12వ తేదీ నుంచి 22వ తేదీ వరకు 11 రోజులపాటు కుంభమాస తిరునాళ్ళు సందర్భంగా వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ అనువంశిక అర్చకులు ఎఆర్ శశిధర్ గురుకుల్ తెలిపారు. 11 రోజులపాటు ప్రతినిత్యం ఉదయం నుంచి రాత్రివరకు విశేష పూజలు, వివిధ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు.
భక్తులు పాల్గొని అలంకారాలు దర్శించుకుని ఆదిదంపతుల కృపకు పాత్రులు కాగలరని ఎఆర్ శశిధర్ గురుకుల్ తెలిపారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జిల్లా విద్యాశాఖ అధికారిగా గంగా భవాని



**నెల్లూరు,ఫ్రిబవరి11 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు జిలా ్ల విద్యాశాఖ అధికారిగా గంగా భవాని నియమితులైయ్యారు. ఈ మేరకు ప్రభత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు డిఈఓగా విధలు నిర్వహిస్తున ఈమె పోస్టింగ్ కోసం ఎదురు చూస్తుంది. కాగా డైట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ పి.రమేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదం







**నెల్లూరు అర్భన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నెల్లూరులోని కలెక్టరేట్‌లో శనివారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. రెండో శనివారం సెలవు దినం కావడంతో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కలెక్టర్ కార్యాలయ భవనం పడమర వైపు ఉండే వాడుకలో లేని స్టోర్ రూమ్‌లో అగ్ని కీలలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు పెద్దవి కావడంతో కలెక్టరేట్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రెండు ఫైర్ ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదం జరగడంతో ఎంతో విలువైన పత్రాలు కాలిపోయి ఉంటాయని అందరూ భావించారు. దీనిపై స్పందించిన కలెక్టరేట్ అధికారులు అగ్నిప్రమాదం సంభవించిన స్టోర్ రూమ్‌లో విలువైన రికార్డులు ఏమీ లేవని స్పష్టం చేశారు. ఆ స్టోర్ రూమ్ వాడుకలోనే లేదన్నారు. అక్కడ పనికిరాని, వాడుకలో లేని ఫర్నిచర్, కుర్చీలు, టేబుళ్లు, కిటికీ ఫ్రేములు మాత్రమే ఉన్నాయని, అవే కాలిపోయాయని తెలియజేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం సంభవించే అవకాశం కూడా లేదన్నారు. ఆ స్టోర్ రూమ్‌కు విద్యుత్ సౌకర్యం లేదన్నారు. చుట్టు పక్కల నుంచి నిప్పు రవ్వలు వచ్చి అక్కడ పడి ఉండవచ్చని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు.

## జగనన్న కాలనీ పనులు వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేసిన గృహాలను ఉగాది నాటికి లబ్ధిదారులకు అందజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే ను పురస్కరించుకుని స్థానిక వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలోని జగనన్న కాలనీ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లేఅవుట్‌ల నిర్మాణ పనుల్లో లక్ష్యాలను నిర్దేశించి అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్, విద్యుద్ధీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగాది నాటికి లబ్దిదారులకు గృహాలను కేటాయించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, సచివాలయ వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## భర్త ఇంటిముందు ధర్నా చేపట్టిన భార్య షానవాజ్



**కావలి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త** పెళ్లయిన రెండునెలలకే షానవాజ్‌ను భర్త, అత్త, బంధువులు వెళ్లగొట్టడంతో సిపిఐనేతల సహకారంతో బాధితురాలు భర్త ఇంటిముందు ధర్నాచేసిన సంఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. కావలి పట్టణ సంకలవారితోటలోని భర్త జాఫర్ ఇంటివద్ద సిపిఐ నేతల అండతో భార్య షానవాజ్ ధర్నా కార్యక్రమం చేసింది. ఇంటిముందు కూర్చొని జరిగిన అన్యాయంపై మీడియాతో వాపోయింది. గుడ్లదొన గ్రామానికి చెందిన షానవాజ్‌కు, కావలి సంకలవారితోటకు చెందిన జాఫర్‌కు వివాహం అయింది. పెళ్లయిన దగ్గరనుంచి భర్త ఆమెతో సంసారం చెయ్యకుండా దూరంగా ఉండడం, పెళ్లంటే ఇష్టంలేదని చెప్పడంతో కొన్నిరోజులపాటు ఇలానే సాగిందని బాధితురాలు వాపోయారు. భర్త జాఫర్ సంసారానికి పనికిరాడని తెలిసినా ఆయనతోనే జీవితం సాగించాలని అనుకున్నానని తెలిపింది. ఈ విషయం తెలిసిందని భర్త, అత్తలు ఇష్టానుసారంగా తనపై దాడిచేశారన్నారు. ఈ విషయం నా కన్నతల్లికి తెలియడం, తన భర్తను, అత్తను అడగడంతో మా అమ్మను కూడా కొట్టి దిక్కున్నచోటికి చెప్పుకోమని బయటకు వెళ్లగొట్టారన్నారు. దీంతో కావలిలోని ఖాజీ ఖలీల్ అహ్మద్‌ను ఆశ్రయించి న్యాయం చేయమని ప్రాధేయపడ్డానన్నారు. ఆయన కూడా మోసం చేసి తన భర్తకు మద్దతుగా మాట్లాడారన్నారు. దిక్కుతోచని పరిస్థితులలో సిపిఐ నేతలను ఆశ్రయించగా వారు అండగా నిలిచారన్నారు. న్యాయం చేయాలంటూ బాధితురాలితో సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఆమెను స్టేషన్‌కు తీసుకువెళ్లారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, షానవాజ్, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, దర్గాబాబు, వాహనాల మధు, సర్దార్, సాబ్‌బాషా, జలీల్, కరీముల్లా, మహిళలు పాల్గొన్నారు.

## ఈసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించండి



**కావలి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త** వయసుపై బడింది ఇది చివరి అవకాశం అందుచేత కావలి ఎమ్మెల్యేగా రానున్న ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు మద్దూరుపాడులో శనివారం ""“విష్ణుశంఖారావం” పేరుతో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. మద్దూరుపాడు ఆంజనేయస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు వేదమంత్రాలతో విష్ణువర్ధన్‌రెడ్డిని ఆశీర్వదించి సత్కరించారు.
అనంతరం ఆయన అభిమానుల హోరులో ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఎన్నికలలో తాను నియోజకవర్గంలోని ప్రజలను సమయాభావం వల్ల కలవలేకపోయానన్నారు. అందుచేత రానున్న ఎన్నికలలో తాను కావలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంఅయ్యానన్నారు. ముందుగానే ప్రజలను కలిసి తనను ఈ సారి గెలిపించాలని కోరుతున్నానన్నారు. వయసు పైబడిందని చివరిసారిగా తాను ఎమ్మెల్యేగా పోటీచేయాలన్న తలంపుతో తీర్మానించుకుని మీముందుకు వచ్చానని ఆశీర్వదించాలని విష్ణుకోరారు. ఇప్పటికే కొన్ని రోజులుగా గ్రామాలలో పర్యటించానన్నారు. ఎక్కడకు వెళ్లినా ప్రజలు, అభిమానులు స్వాగతం పలికడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నేను ఎన్నికల వాగ్దానాలు చేయడంలేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే అండగా ఉంటూ ప్రజాసేవ చేసుకుంటానని తెలిపారు. ఈ ఒక్కసారికి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. విష్ణువర్ధన్‌రెడ్డి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు. మద్దూరుపాడు గ్రామంలో ఆయనకు ప్రజలు నీరాజనం పలికారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్యకళ్యాణం



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి 10 ప్రబాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు శోభాయమానంగా ఆలంకారం నిర్వహించినఅనంతరం వేదపండితులు, వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లఉత్సవ మూర్తులను తిరుచ్చిపై వుంచి ఉత్సవంగా తీసుకువచ్చి, స్వామి వారి సహస్ర దీపాలంకరణ మండపంలో వుంచి సహస్ర దీపాలంకరణసేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి, ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఇతర ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## జిల్లా ఆర్చరీ జట్ల ఎంపికలు



**నెల్లూరు,ఫ్రిబవరి10 ప్రభాతవార్త-విద్య** జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్ధానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించారు. సీనియర్ ఇండియన్ రౌండ్, రికర్వ్ రౌండ్ విభాగాల్లో స్రీ_త, పురుషులకు పోటీలు నిర్వహించిన ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని ఈనెల 28నుండి విజయవాడలో జరిగే రాష్ట్రస్ధాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. కాగా మహిళల ఇండియన్ రౌండ్‌లో పి.హర్షిని, ఎన్.లక్ష్మి ప్రశాంతి, ఎ.మెనిక, ఎ.తనూష, పురుషుల ఇండియన్ రౌండ్‌లో డి.మనోజ్ కుమార్, జి.వెంకటలోకేష , ఎ.బాగ్యరాజ్, పురుషులు రికర్వ్ రౌండ్‌లో కె.తరుణీష్‌జైత్వ్, ఆర్.సాయి వకార్, శ్రీనాద్, బి.నూతన్, పి.రాజశేఖర్, వి.ఉజ్వల్ శ్రీనివాస్, తదితులు ఎంపికయ్యారు. అసోసియేషన్ అధ్యక్ష్య కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష, పావురాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఈనెల 12 నుండి నర్సాపురంలో జోనల్‌స్థాయి టోర్నమెంట్



**ఇందుకూరుపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని నర్సాపురం గ్రామంలో హైస్కూల్ ప్రాంగణంలో 98 వ గ్రీమ్స్ జోనల్ స్థాయి టోర్నమెంట్ సంబంధించి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని బాలికల హైస్కూల్ వ్యాయామ సిబ్బంది పల్లవి మాట్లాడుతు ఈనెల 12,13,14 తేదిలలో జరగబోవు జోనల్ స్థాయి టోర్నమెంట్ వివరాలు వెల్లడించారు. జోనల్‌స్థాయిలో కోవూరు నియోజకవర్గానికి సంబంధించి 5 మండలాల స్కూల్ విద్యార్థులు పాల్గోంటారని తెలిపారు. స్కూల్ విద్యార్ధులు రెండు క్యాటగిర్లుగా జూనియర్,సీనియర్ గా పాల్గోంటారని తెలియజేశారు. అలాగే 17 రకాల ఆటలపోటీలు ఉంటాయని ఈ ఆటలలో విద్యార్ధులు పాల్గోననున్నారని చెప్పారు. గెలిచిన విద్యార్ధులకు 9 వందలు పై చిలుకు బహుమతులు అందజేస్తారని అన్నారు. ఈకార్యక్రమాన్ని నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు సహాయంతో స్ధానిక నాయకుడు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఇందుకూరుపేట జడ్‌పి బాలికల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీలత, నర్సాపురం ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు అయిదు మండలాల వ్యాయా మ ఉపాద్యాయులు పాల్గోన్నారు.

## నాడు ఎమ్మేల్యేని అడ్డుకున్న వారే నేడు అభినందించారు



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెంలోని కెంఎం హాస్పటల్ ఎదురుగా ఇటీవల గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని శ్రీనివాసులు అనే వ్యక్తి అడ్డుకుని మా వీధికి రోడ్డు వేస్తేనే మీరు రావాలంటు ఆగ్రహించిన విషయం విదితమే. ఆ సంఘటన పై స్పందించిన ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నెలరోజులలోపు ఈవీదికి సిమెంట్ రోడ్డు వేయించారు. శనివారం ఆయన దానిని పరిశీలించారు. గడగడపకు కార్యక్రమంలో ఆయనను అడ్డుకున్న శ్రీనివాసులు అనే వ్యక్తి శనివారం ఎమ్మేల్యే రోడ్డును పరిశీలిస్తుండగా వచ్చి సారి చెప్పి ఎమ్మేల్యేని అభి నందించారు. వెంటనే తీయించి వేసిన బొంకును కూడా పెట్టుకోమని చెప్పడంతో శ్రీనివాసులు ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. శ్రీనివాసులు ఎమ్మేల్యే వెంట పూర్తి వరకు తిరగడం కొసమెరుపు ఈకార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైసిపి నాయకులు మోర్ల మురళీ, చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,డాక్టర్ అల్లాబక్షు,మోర్ల జయంతి, శ్రీకాంత్‌రెడ్డి,మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్షు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఏ.ఇ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## సెటైర్లు కాదు అభివృద్ధి ఎక్కడ




**నెల్లూరు ఫిబ్రవరి 11, ప్రభాతవార్త-వైద్యం** గడప గడప కార్యక్రమంలో చంద్రబాబునాయుడు, లోకేష్‌లపై నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ సెటైర్లు వేయడమే కాని, నగరంలో ఆయన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో ఆయన చేసింది శూన్యమని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు ఆరోపించారు. శనివారం నగరంలోని 41వ డివిజను ఇన్‌చార్జ్ పాలూరు.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మనుమసిద్ధినగర్, ఉయ్యాలకాలువ ప్రాంతాల్లో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సుబ్బారావు పాల్గొని వైసీపీ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న వస్తాడు ఉద్ధరిస్తాడు అని చెప్పిన అనిల్ నగరాన్ని ఏమి ఉద్ధరించాడన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు పాదయాత్రలో ఆయన చెప్పిన ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చలేని వ్యక్తి ఏవరైనా ఉన్నారంటే అది జగనేనన్నారు. నగరంలో దోమల బెడద ఎక్కువగా ఉందని గత టీడీపీ హయాంలో మంత్రి నారాయణ ప్రత్యేకంగా దోమల నివారణకు ఫాగింగ్ వాహనాలను ప్రవేశపెట్టారని అవి ఇప్పుడు చూద్దామన్నా కనపడడం లేదన్నారు. కనీసం మురుగు కాలువల్లో ఆయిల్‌బాల్స్‌ని కూడా మున్సిపల్ అధికారులు వేయడం లేదని ఆయన ఆరోపించారు. దోమల వలన విషజ్వరాలతో నగరంలోని వేలాదిమంది ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నా కనీసం నగర ఎమ్మెల్యేకి చీమ కుట్టినట్లైన లేదన్నారు. ఆయన ఇతరులను విమర్శించడానికి మాత్రమే ప్రజలు ఆయనను గెలిపించినారని అనుకుంటున్నట్లు ఉన్నాడన్నారు. ఇలాంటి వారిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం మా ఖర్మని నగర ప్రజలు ఛీదరించుకుంటున్నారని ధర్మవరం అన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు డెంగ్యూ బారి నపడుతున్నా అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే రంగులు, స్టిక్కర్ల హడావుడి చేస్తూ ప్రజల ధనాన్ని మంచినీళ్ళ ఖర్చు చేస్తున్నారని మండిపడ్డాడు. ప్రజలు నిత్యావసర సరుకులతో సహా అన్ని వస్తువులు నియంత్రణలోకి రావాలంటే చంద్రబాబునాయుడుకే సాధ్యం అవుతుందని, ప్రతి ఒక్కరు అది దృష్టిలో ఉంచుకుని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఏంతైనా ఉందని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒంటేరు.శ్రీనివాసులు, డాక్టర్ ధర్మవరం.గణేష్‌కుమార్, కేసి.భాస్కర్, కోటపాటి.రాజ, సిద్ధకళాచారి, కె.సుధాకర్, వీరమల్లు.చంద్ర, మన్నార్‌స్వామి, రాళ్ళ.సురేష్, కొండూరు.వేణు, కస్తూరయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గోన్నారు.

## వివాహ ఖర్చులకు పదివేల రూపాయాలు



**ఉదయగిరి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం గ్రామానికి చెందిన ఎస్‌సి కాలనీలోని గొల్లపల్లి బివలా కు పెళ్ళి ఖర్చుల నిమిత్తం గండిపాళెం జి.ఎం.కె ట్రస్టు ఆద్వర్యంలోగుంటుపల్లి మాలకొం డయ్య చౌదరి 10 వేల రూపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేశ్వర్లు,శారణోసుమన్, షేక్ రహిమా ,షేక్.జిలానీ, తదితరులున్నారు.

## పండిట్ ధీనదయాల్‌కు ఘన నివాళులు



**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** : కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో శనివారం సాద్ధాంతకర్త పండిట్ ధీనదయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రఘురామయ్య మాట్లాడుతూ ఏకాత్మత మాధవ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన సిద్ధాంతకర్త ఆయనే అన్నారు. అట్టడుగున ఉన్న మానవుడు అనేక సుఖాలు అనుభవించాలని ఆధ్యాత్మిక దృక్పదంతో మానవ సేవ చేయడమే సరైన జీవన విధానమని వాదించిన మహనీయుడు ఆయనే అన్నారు. పెట్టుబడిదారీ విధానాలపై భారతదేశం ఆధారపడకూడదని భావించడమే కాకుండా స్వావలంభన కళ ఆర్థిక వ్యవస్థ గ్రామాభివృద్ధికి సరైన ప్రధాన అధారమని భావించారన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టిన ఆయన అతి సామాన్య వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ మరణానంతరం జనసంఘ్ పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కె. నగేష్, ఉపాధ్యక్షుడు పెంచలరెడ్డి, పార్టీ నేతలు పి. సుబ్బారావు, వై. మునిరత్నం నాయుడు, డి. శ్రీనివాసులు, డి. సురేష్, డి. మల్లికార్జున, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## జాతీయసైన్సు దినోత్సవ పోటీల వారోత్సవాలు




**కావలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** జాతీయసైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సైన్సు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈ వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జానకిరాం, కార్యవర్గ సభ్యులు చాకలకొండ శారదలు తెలిపారు. కావలి పట్టణం రైల్వేరోడ్డులోని జర్నలిస్టు క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 28వ తేదీ జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి రెడ్‌క్రాస్ భవనంలో సైన్సు వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి ఈ వారోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఈ పోటీలలో 6,7 తరగుతలవారిని జూనియర్లుగా, 8,9,10 తరగతులువారిని సీనియర్లుగా విభజించామన్నారు. జూనియర్లు, సీనియర్లలో ముగ్గురు, మగ్గురు విద్యార్థులు పాల్గొనాలన్నారు. 13వ తేదీ వ్యాసరచన, 14వ తేదీ వకృత్వపోటీలు, 15తేదీ చిత్రలేఖనం, 16వ తేదీ నృత్యపోటీలు, 17వ తేదీ సందేశాత్మక పాటలు, 21న సైన్సు క్విజ్ జరుగుతుందని తెలిపారు. సైన్సుడే రోజున వైజ్ఞానిక ప్రదర్శనపోటీ ఉంటుందన్నారు. ఈ పోటీలలో దాదాపు 30 పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ పోటీలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. కోవిడ్‌వలన గత రెండు సంవత్సరాలుగా నిర్వహించలేదని తెలిపారు. ఈ సమావేశంలో జనవిజ్ఞానవేదిక సంయుక్త కార్యదర్శి యస్.కె.ఖాదర్‌బాషా, హరినారపరెడ్డి పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలి

**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** : కోవూరులోని గాదిరాజు గార్డెన్స్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలకు సంబంధించి క్రీడాకారులను శనివారం రాత్రి టీడీపీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. గెలుపు ఓటమిలను సమానంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంత పెద్ద ఎత్తున ఫ్లడ్ లైట్ల వెలుతురులో రాష్ట్రస్థాయిలో 8 జిల్లాల నుంచి కబడ్డీ ట్లను ఆహ్వానించి ఈ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులు డి. విజయ్‌బాబు, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి లవకుమార్, ఉపాధ్యక్షుడు డేవిడ్ జాన్సన్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జె. విజయానంద్, ఈసీ సభ్యులు సింహాద్రి, పెద్ద ఎత్తున క్రీడాకారులు , క్రీడాభిమానులు ఉన్నారు.

**ఎంపైర్లుగా వీరే..** రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లాకబడ్డీ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా అనంతపూర్, కర్నూల్, తదితర ప్రాంతాల నుంచి వచ్చిన అంపైర్లుగా ఆర్. రమణయ్య, బి. రామకృష్ణ, ఎన్. మంగరాజు, పి. బసవయ్య , కె. గోపిరాజు, పి. నరేంద్ర, ఎస్. గంగాధర్, ఏ. హరికృష్ణలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## దాసరి వెంకటశశికాంత్‌రెడ్డిచే యాచకులకు దుప్పట్లు పంపిణీ



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 11, ప్ర భాతవార్త:** శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శని వారం ఉదయం నెల్లూరులోని ఇరుకళల పరమేశ్వరి దేవాలయం సమీపంలో యాచకులకు ఓబీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ దాసరి వెంకట శశికాంత్‌రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శశికాం త్‌రెడ్డి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నాసాయం చేసే చేతులు మిన్న అని చలికాలంలో ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని, అందరూ బాగుండాలి.. అందులో మనముండాలి.. ఉన్న దాంట్లో నలుగురికి సహాయం చేయాలని కోరా రు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు మాట్లాడుతూ ఎదుటి వారి నుంచి తీసు కోవడం కంటే ఇవ్వడంలోనే ఎక్కువ ఆనందం, సంతృప్తి ఉంటుందన్నారు. మన సంతోషానికి కారణమైన పేదవారి శ్రమకు విలువ కట్టినప్పుడే మన జీవితానికి అర్థం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ కె.మురళీమోహన్‌రాజు, నందకృష్ణాచారి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా హయాంలో ఆక్వారైతులు ఆత్మహత్యలు



**ఇందుకూరుపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామంలో టిడిపి ఆద్వర్యంలో ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతు వైకాపా పాలనలో అక్వారైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ఆక్వా రైతులు జోన్ విదానం కారణంగా కరెంటు బిల్లులు అధికంగా రావడంతో గత్యంతరం లేని పరిస్థితులలో ఆక్వా రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎదురైందని అన్నారు.

ఆక్వా రైతులు క్రాప్ హాల్డ్ ప్రకటించే పరిస్థితి ఎదురైందని అన్నారు. అక్వా రంగం పై ఆధారపడిన అనేక మంది రైతులు దిక్కుతోచని పరిస్దితులలో అప్పులు ఊబిలో కూరుకోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆక్వా రంగాన్ని కాపాడాలని సూచించారు. ప్రభుత్వం స్పందించిని పక్షంలో టిడిపి ఆద్వర్యంలో రైతు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈకార ్యక్రమంలో భాగంగా దినేష్‌రెడ్డికి స్దానిక నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఆయన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అద్యక్షులు వీరేంద్రచౌదరి,పి చెంచలబాబుయాదవ్,స్దానిక నేతలు హరినాయుడు,రవినాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## లోక్ అదాలత్‌లో 1247 కేసులు పరిష్కారం




**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మెగా లోక్ అ ్దాలత్ కార్యక్రమంలో మొత్తం 1247 కేసులు పరిష్కారం అయ్యాయి. ఇందులో సివిల్ కేసులు 21 కాగా.. బ్యాంకులకు సంబంధించిన కేసులు 69 పరిష్కారమయ్యాయి. మిగిలిన 1035 కేసులను,,,, 122క్రిమినల్ కేసులూ పరిష్కారం కాబడ్డాయి. ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లకు సంబంధించిన మేనేజర్లు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వియాని హోమ్స్ సేవలు స్ఫూర్తిదాయకం



**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కోవూరులోని వియాని హోమ్స్ పాఠశాలకు సంబంధించిన నిర్వాహకులు మానసిక వికలాంగులకు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి మానసిక, శారీరక వికలాంగుల పిల్లలను అక్కున చేర్చుకుని వారికి విద్యాబుద్ధులు అందించడమే కాకుండా వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికి తీసేలా వియాని హోమ్స్ చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం వారికి వ్యక్తిగత పరిశుభ్రత కోవిడ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం నిత్యావసర వస్తువులు, కోవిడ్‌కు సంబంధించిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వియాని హోమ్స్ డైరెక్టర్ రమా, పీఆర్‌వో జయ, బెనోమి, సురేఖ, తదితరులు ఉన్నారు.

## వైవంగా పల్లకి సేవ



**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కోవూరు లో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవ స్థానంలో శనివారం స్వామివారికి ఆలయ ప్ర ధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యం లో అభిషేక పూజలను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రథలతో నిర్వహించారు. అనంతరం నా గవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కా ర్య క్రమాన్ని కన్నులపండువగా నిర్వహిం చా రు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా పార్థ సారధి-సరస్వతి, కుటుంబ సభ్యులు వ్యవహా రించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బ య్య స్వామి, నందకుమార్ స్వామి, తదితరులు ఉన్నారు.

## స్మాష్ రాకెట్ డెమో నేడు



**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కోవూరు లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీ డా ప్రాంగణంలో ఆదివారం స్మాష్ రాకెట్ క్రీ డకు సంబంధించి డెమో కార్యక్రమంతో పా టు క్రీడా ఎంపికలు కూడా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర స్మాష్ రాకెట్ ప్రెసిడెంట్ దేవిక అ న్నా రు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో ప్రధానోపా ధ్యాయుడు నరసింహామూర్తితో కలిసి ఆమె మాట్లాడుతూ ఆదివారం ఈ పాఠశాలలోని సమావేశ మందిరంలో సా మ్‌ష్ రాకెట్ రాష్ట్ర అసోసియేషన్ సర్వ సభ సమావేశం నిర్వహించడం .జరుగుతుందన్నారు. ఈ క్రీడకు సంబంధించి జూనియర్స్, సబ్ జూని యర్స్, సీనియర్స్, ప్రో సీనియర్స్ ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఈ క్రీడను ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## నేషనల్ లోక్ అదాలత్‌లో 1261కేసులు పరిష్కారం



**కావలి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త** కావలి కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన నేషనల్ లోక్‌అదాలత్‌లో 1261 కేసులు పరిష్కారానికి నోచుకున్నాయి. ఈ కార్యక్రమంలో కావలి సీనియర్ సివిల్ జడ్జి లోక్‌అదాలత్ ఛైర్మన్ యం.శోభ, మేజిస్ట్రేట్ అన్నపూర్ణశ్రీ లు పాల్గొని కేసులను పరిష్కరించారు. సివిల్,క్రిమినల్,బ్యాంక్ రికవరి, బియస్‌ఎన్‌యల్ కేసులు పరిష్కరింపబడ్డాయి. 91లక్షల రూపాయలు రికవరి అయ్యాయి. ఈ కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యులు ఎస్‌ఎక్స్‌కెనడి, శ్రీదేవి, బాలాజి, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు. నేషనల్ లోక్ అదాలత్ విజయవంతం చేసినందుకు న్యాయమూర్తులు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ కుర్చీలు వితరణ

**వరికుంటపాడు,ఫిబ్రవరి11,ప్రభాతవార్తః** మాదవరపు నాగేంద్ర మెమోరియల్‌ట్రస్ట్ ఛైర్మన్ మాదవరపు నాగరాజు దాతృత్వంతో తను చదువుకున్న పాఠశాల కాకుల్లువారిపల్లె ఉన్నతపాఠశాల పదవతరగతి విద్యార్థులకు తనవంతు సాయంగ స్టడిచైర్లు,ప్యాడ్స్ ఇతరవస్తువులను విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగ ప్రదానోపాధ్యాయుడు బాలభాస్కర్ మాట్లాడుతు ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేపడుతున్నారని అలాగె పాఠశాల పూర్వవిద్యార్థిగ పాఠశాల అభివృద్ధికోసం తనవంతు సహాయసహకారాలు అందిస్తు పేదవిద్యార్థులకు అండగ నిలుస్తున్నారన్నారు. పదవతరగతి విద్యార్థులకు 18 స్టడిచైర్లను ప్యాడ్లను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. పాఠశాల విద్యాకమిటిచైర్మన్ కాకొల్లు శ్రీని వాసులు,గ్రామస్తులు సందిరెడ్డి మాలకొండయ్య,ఆరికొండ వెంకటరత్నం,గోపిచంద్,వెంకటేశ్వర్లు,వెంగయ్య,ఉపాద్యాయులు విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.